# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.02.10.2025.**

**అమ్మవారి ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి దంపతులు**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో చివరి రోజు చివరి రోజు అధిక సంఖ్యలో వచ్చిన భవానీ భక్తుల రద్దీని స్వయంగా పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరిగింది. మూలా నక్షత్రం సందర్భంగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్త్ ను స్వయంగా పర్యవేక్షించడం జరిగింది.

ఈ నేపధ్యంలో మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ల ద్వారా అన్ని ప్రాంతాలను పరిశీలించి, రద్దీ ఎక్కువగా ఉన్న సీతమ్మ వారి పాదాలు ఘాట్ వద్ద, వినాయక టెంపుల్ పరిసర ప్రాంతలలో స్వయంగా పర్యవేక్షస్తూ అధికారులకు అప్పటికప్పుడు సలహాలను అందిస్తూ ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భవాని భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా బందోబస్త్ లోని అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

అనంతరం నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి దంపతులు మరియు ఇతర పోలీసు అదికారులు అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని కోలాటం ఆడారు.